సాక్షి
గురజాల, మాచర్ల
బుధవారం । 15 । ఫిబ్రవరి । 2023

ప్రగతి ప్రదాత పీఆర్కే

- రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులకు అంకురార్పణ
- మాచర్ల ముద్దు బిడ్డలా ముందుకు..
- జేజేలు పలుకుతున్న జనం
- నేడు పిన్నెల్లి జన్మదినోత్సవం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) (ఫైల్)



ప్రభుత్వ విప్ పీఆర్కేకు హారతులు పదుతున్న దృశ్యం

మాచర్ల: ఒకప్పుడు వెనుకబడిన నియోజకవర్గం.. ఫ్యాక్షన్, నక్సలిజాలతో బేజారైన ప్రాంతం.. తాగు నీటికి కటకటలాడిన వైనం.. అలాంటి మాచర్ల నియోజకవర్గాన్ని ప్రగతి బాట పట్టించిన నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే). ఈ ప్రాంత అభివృద్ధికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తొలి అడుగులు పడ్డాయి. ఆ అడుగుల్లో అడుగులు వేస్తూ.. ఈ ప్రాంత ప్రగతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పిన్నెల్లి విశేష కృషి చేశారు. ఫలితంగా నియోజకవర్గ ముఖచిత్రమే మారిపోయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. వరికపూడిసెలకు అనుమతుల కోసం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి పిన్నెల్లి శ్రమిస్తున్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి మాచర్లకు నీటిని తీసుకొచ్చేందుకు నిధుల కోసం పీఆర్కే చర్యలు చేపట్టారు. పట్టణంలో 50 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. వెల్దుర్తి మండలంలో వివిధ రోడ్ల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మనబడి నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి కృషి చేశారు. సచివాలయాల ఏర్పాటుతోపాటు వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలను నేరుగా పార్టీలకతీతంగా ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. నియోజకవర్గంలో ఆసరా, అమ్మఒడి, చేదోడు, పంటల బీమా, వాహన మిత్ర, రైతుభరోసా, పింఛన్ కానుక, కాపు నేస్తంతోపాటు 29 పథకాలు మూడున్నరేళ్లుగా ప్రజలకు అందేలా పిన్నెల్లి చొరవ చూపారు. పురపాలక సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పంచాయతీలు, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలనూ ఏకగ్రీవం చేశారు. మొత్తంగా నియోజకవర్గంలో తన హవాను కొనసాగిస్తూ పేదలతోపాటు అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజల మనిషిగా, పిలిస్తే పలికే పీఆర్కేగా ఆయన పేరుపొందారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజల ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి కేటాయిస్తున్న ఘనత పీఆర్కేదే. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న పిన్నెల్లికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. బుధవారం పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఊరూవాడా సంబరాలు చేసేందుకు సిద్ధమయ్యారు.

అంచెలంచెలుగా ఎదిగిన ప్రజా నేత

- 2006లో జెడ్పీటీసీగా, 2009లో శాసన సభ్యునిగా ఎన్నిక
- ప్రజాభిమానంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయకేతనం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న, మంత్రి సురేష్, ప్రభుత్వ విప్ పీఆర్కే (ఫైల్)

మాచర్ల నియోజకవర్గ చరిత్రలో 2009కి ముందు ఏ నేత కూడా రెండోసారి గెలిచిన దాఖలా లేదు. ఆ చరిత్రను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తిరగరాశారు. వరుసగా నాలుగుసార్లు విజయదుందుబి మోగించారు. తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు. మూడు దశాబ్దాల కిందట రాజకీయాల్లోకి ప్రవేశించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తొలుత కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులుగా పలు పదవులలో పనిచేశారు. 1999, 2004లో జరిగిన ఎన్నికలలో తన బాబాయి పిన్నెల్లి లక్ష్మారెడ్డి కోసం పని చేశారు. పార్టీ కోసం కష్టపడిన పీఆర్కే సేవలకు గుర్తింపుగా 2006లో ఆయనను వెల్దుర్తి జెడ్పీటీసీ అభ్యర్థిగా ఎంపిక చేయగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తరువాత తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితోపాటు ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ తరఫున శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి తన అభిమాన నాయకుడైన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట పిన్నెల్లి నడిచారు. శాసన సభకు రాజీనామా చేశారు. తిరిగి వైఎస్సార్ సీపీ తరఫున 2012లో పోటీ చేసి 16వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఆయన వెనుతిరిగి చూసుకోలేదు. తిరిగి 2014లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలోనే ప్రతిపక్షంలో విప్‌గా ఎంపికయ్యారు. తిరిగి 2019లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేసి 23 వేల మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వ విప్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఏడు నియోజకవర్గాలను సమన్వయం చేస్తూ రాబోయే ఎన్నిల్లో పార్టీ గెలుపు కోసం విశేష కృషి చేస్తున్నారు.

నవరత్నాలతో నవ శకానికి నాంది

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పష్టీకరణ
- అడిగొప్పలలో 9వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం
- పీఆర్కేకు అడుగడుగునా ఘన స్వాగతం, గజమాలతో సత్కారం

దుర్గి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలతో ప్రతి వర్గానికీ మంచి జరుగుతోందని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) చెప్పారు. మంగళవారం అడిగొప్పల గ్రామంలో 9వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పీఆర్కేకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ నాయకులు వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం పీఆర్కే ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధిని వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మూడు రోజుల క్రితం ప్రజలు ప్రస్తావించిన నీటి సమస్యను మంగళవారం ఎంపీడీఓ గౌసియాబేగం పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ గ్రామంలో కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారని విమర్శించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. టీడీపీ నాయకుల విష ప్రచారాలను నమ్మవద్దన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే జన్మదినం సందర్భంగా గ్రామంలో పలుచోట్ల నాయకులు ఆయన చేతుల మీదుగా భారీ కేక్ కటింగ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాలి రామయ్య, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, వైస్ ఎంపీపీ ఊరుబండి యోగయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, పార్టీ నాయకులు నల్లబోతు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ షేక్ హుస్సేన్, కటకం చిన వెంకటయ్య, నాలి శ్రీను, కొనకంచి బాలు, సంక్రాంతి సీతయ్య, తోట వాసు, జంగా యలమంద, నాగెండ్ల లక్ష్మీనారాయణ, జక్కు రమేష్, షేక్ నాగుల్‌మీరా, మైలవరపు మహేష్, రాయల మధుబాబు, తాళ అంబారావు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, ఉప్పు రామకృష్ణ, షేక్ జానీ, రాయపాటి నాగేశ్వరరావు, మాచర్ల జార్జి, వేముల సత్యనారాయణ, చిలకల అంజిరెడ్డి, డాక్టర్ వెంకయ్య పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే


ప్రభుత్వ విప్ పీఆర్కేను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

ప్రభను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ తిరునాళ్లకు తరలివెళ్లేందుకు గురవాయపాలెం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటవుతున్న భారీ విద్యుత్ ప్రభ సిద్ధమవుతోంది. మంగళవారం సాయంత్రం ప్రభను రథంపై నిలబెట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభను సందర్శించారు. ప్రభ నిర్వాహకులను ఆయన అభినందించారు. దాదాపు 100 అడుగుల ఎత్తుతో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు. నరసరావుపేట-కోటప్పకొండ రహదారిలో ప్రభ ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు ఈనెల 16న ప్రభను కొండకు తరలిస్తున్నారు.

గ్రంథాలయం పరిశీలన

చిలకలూరిపేటటౌన్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ స్థానిక శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు కావల్సిన పోటీ పరీక్షల పుస్తకాలను త్వరలో అందుబాటులో తెస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో లభ్యమౌతున్న పుస్తకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్శకుల రిజిస్టర్‌ను పరిశీలించారు.


జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్
పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి. అధ్యక్షులు
గౌ॥ శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మండల తహశీల్దార్లు
కారంపూడి । దుర్గి । వెల్దుర్తి । మాచర్ల । రెంటచింతల

ఆయుష్మాన్ భారత్ హెల్త్ సైకిల్ ర్యాలీ

రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం అయుష్మాన్ భారత్ హెల్త్ సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థులతో ఆయుష్మాన్ భారత్ హెల్త్ సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకము అమలుజేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రేవతి బాయి, హెల్త్‌సూపర్‌వైజర్ షేక్ అబ్బుల్ రెహమాన్, ఎంపీహెచ్‌ఈవోలు ఎస్. సురేష్ కుమార్, పి. శ్రీనివాసరావు, ఎంపీహెచ్ ఎస్ కె.అచ్యుతరామన్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




నేడు రక్తదాన శిబిరాలు, అన్నదానాలు

మాచర్ల: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజకవర్గంలో భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధమయ్యారు. దీనికోసం అన్ని ఏర్పాట్లూ పూర్తిచేశారు. పట్టణంలోని అనాథాశ్రమాలు, ప్రభుత్వ వైద్యశాల, వివిధ ప్రాంతాలలో అన్నదానాలు జరపనున్నారు. పండ్లు పంపిణీ చేపట్టనున్నారు. తొలుత పీఆర్కే పాత మాచర్లలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుంచి చెన్నకేశవస్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరి, వెంకటేశ్వరస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందుతారు. చర్చి పాస్టర్లు, మదర్సాలో ఆశీస్సులు అందుకుంటారు. విద్యార్థులకు వివిధ సేవా కార్యక్రమాలు జరుపుతారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అనేక ప్రాంతాలలో వాడవాడలా పీఆర్కే జన్మదిన కార్యక్రమాలు జరపనున్నారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించనున్నారు.


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్కే(ఫైల్)

ఆకట్టుకున్న కటౌట్



కారెంపూడి: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కారంపూడి కార్యకర్తలు సంబరాలకు సిద్ధమయ్యారు. వాడవాడలా ఫ్లెక్సీలు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు. కారంపూడిలో వారు ఏర్పాటు చేసిన కటౌట్ విశేషంగా ఆకట్టుకుంటోంది.

బాధ్యతలు స్వీకరించిన ఈపూరు తహసీల్దార్

ఈపూరు: మండల తహసీల్దార్‌గా రామావత్ వెంకటేశ్వర్లు నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేస్తానని, తమ కార్యాలయంలో ఎటువంటి రెవెన్యూ సమస్యలు లేకుండా చూడటమే తన బాధ్యత అని అన్నారు. వివాదాస్పద భూములు, తమ పరిధిలోని భూముల వ్యవహారం తాము కలుగచేసుకోబోమని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే పనిచేస్తానన్నారు. రెవెన్యూ కార్యక్రమాల పరంగా ప్రజలు తనను ఎల్లప్పుడు కలవచ్చన్నారు. అనంతరం ఆయనను పలువురు ప్రజాప్రతినిధులు కలిశారు.

చిరుమామిళ్లలో ఆలయాల వార్షికోత్సవం

నాదెండ్ల: చిరుమామిళ్ళ గ్రామంలో కొలువైయున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి, ఎస్టీకాలనీలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల నాలుగో వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. నాలుగేళ్ల క్రిందట రెండు ఆలయాలను సుమారు రూ.50 లక్షల వ్యయంతో గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి నిర్మించిన విషయం విదితమే. అప్పటి నుంచి ప్రతి ఏడాది రెండు ఆలయాల్లో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు ఆలయాల్లో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు చేశారు. మొక్కుబడులు తీర్చారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మీ, ఉపసర్పంచ్ మేకల హనుమాయమ్మలు రెండు ఆలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యు లు శ్యామల వెంకటరెడ్డి, యన్నం శివారెడ్డి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

నరసరావుపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో బాలుడికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామిరెడ్డిపేట వాసవీ కళాశాల సమీపంలో నిఖిల్ సాగర్ రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చి న ద్విచక్రవాహనం ఢీకొంది. సంఘటనలో బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని కుటుంబ సభ్యులు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యుత్ అధికారుల దాడులు

చిలకలూరిపేటటౌన్: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారుల ఇళ్లపై విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించా రు. ఈ సందర్భంగా చిలకలూరిపేట ఏడీఈ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. టౌన్–2 పరిధిలో 33 బృందాలుగా ఏర్పడిన అధికారులు అనధికారికంగా విద్యు త్ వినియోగానికి పాల్పడుతున్న 100 సర్వీసులను గుర్తించి రూ.5,25,600 అపరాధ రుసుం విధించారు. వీరిలో విద్యుత్ చౌర్యం చేస్తున్న 3 కేసులు నమోదు చేసి, రూ. 1,14 లక్షలు అపరాధ రుసుం విధించారు. అదనపు లోడు వినియోగిస్తున్న వారిపై 94 కేసులు నమోదు చేసి రూ. 3,91 లక్షలు విధించారు. దాడులు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. దాడుల్లో సీఆర్‌డీఏ సర్కిల్ ఎస్ఈ ఈ టి.విజయకుమార్, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సీహెచ్ రమేష్, కేవీఎల్ఎన్ మూర్తి, చిలకలూరిపేట ఏడీఈ ఆర్ అశోక్ కుమార్, టౌన్ ఏఈఈ పి.భార్గవి పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం


ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంఅండ్ హెచ్‌వో శోభారాణి

చిలకలూరిపేట: క్యాన్సర్ రహిత సమాజం కోసం కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ర్యాలీని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ జి శోభారాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండి క్యాన్సర్ నుంచి రక్షణ పొందాలని చెప్పారు. అనారోగ్య కరమైన ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. డీఎం అండ్ హెచ్‌వో శోభారాణి మాట్లాడుతూ అలసట, బరువు తగ్గడం, జ్వరం, బలహీనత, చర్మ సంబంధ మార్పులు, అవాంఛిత రోమాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. రొమ్ము పరిణామంలో మార్పు, రక్తం రావడం వంటి లక్షణాలు రొమ్ము క్యాన్సర్‌కు దారి తీస్తాయన్నా రు. దగ్గినప్పుడు రక్తం పడటం , కారణం లేకుండా బరువు తగ్గడం వంటివి ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలని చెప్పారు. ఆకలి మందగించటం, అజీర్ణం, రక్తంతో కూడిన వాంతులు జీర్ణాశయ క్యాన్సర్ లక్షణాలన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స అందజేయవచ్చని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డీఈఈ తోట వెంకటరమణ, డాక్టర్ ఆర్.గోపీనాయక్, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

శావల్యాపురం: ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపా లని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వేముల వెంకట భాస్కర్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయుష్మాన్ భారత్ బ్లాక్ లెవల్ హెల్త్‌లో భాగంగా సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం వలన ఉత్సాహంగా ఉంటారన్నారు. గుండెకు సంబంధించిన వ్యాధుల నియంత్రణకు దోహద పడుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో అధికారులు సైకిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బీవీ నాగేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త ఇంకోల్లు నాగలక్ష్మి ఆశ, విద్యార్థులు పాల్గొన్నారు.













జన్మదిన
శుభాకాంక్షలు
Wish you Happy Birthday
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్
పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి. అధ్యక్షులు
గౌ॥ శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు
కారంపూడి , దుర్గి , వెల్దుర్తి , మాచర్ల , రెంటచింతల

కుట్టుమిషన్లు అందజేత


కుట్టు మిషన్‌లను అందజేస్తున్న పుష్ప సంస్థ ప్రతినిధులు

రాజుపాలెం: మహిళలు టైలరింగ్ నేర్చుకోవడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని పుష్ప కుట్టు సెంటర్‌లో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు పుష్ప సంస్థ డైరెక్టర్ గుమ్మడి శ్యామ్‌కుమార్‌తో కలిసి ఆయన సర్టిఫికెట్లను మంగళవారం అందజేశారు. కుట్టు మిషన్ నేర్చుకున్న పదిమంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తోటకూర యోహాన్ రాజు, గుమ్మడి విద్యాసాగర్, వీఎస్ఏ మున్రే సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటీఎస్‌తో రుణవిముక్తులు కండి

అచ్చంపేట: ఓటీఎస్ (వన్‌టైం సెటిల్‌మెంట్) ద్వారా గృహ లబ్ధిదారులు రుణ విముక్తులు కావాలని సర్పంచ్ కంబాల వీరబాబు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకుని బకాయిలు చెల్లించిన లబ్ధిదారులకు మంగళవారం ఆయన రుణవిముక్త పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ అచ్చంపేట పార్టీ కన్వీనర్ షేక్ సైదాసాహెబ్, చెన్నకేశవులు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

శివాశీస్సులతో ఎడ్ల పందేలు జయప్రదం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి


సీనియర్ జాక్‌పట్ విభాగంలో విజేతగా నిలిచిన గుంటూరు జిల్లా కుంచనపల్లి ఎద్దులు

సత్రశాల(రెంటచింతల): పరమేశ్వరుని ఆశీస్సులతో ఎడ్ల పందేలు విజయవంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా శివభక్త కుంటి మల్లారెడ్డి అన్నదాన సత్రంలో మాచర్ల ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనల్లో భాగంగా సీనియర్ విభాగం జాక్‌పట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించి మాట్లాడారు. జాతీయస్థాయిలో ఎడ్ల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతులకు సకల సౌకర్యాలూ కల్పించడం ఆనందంగా ఉందన్నారు. గెలుపొందిన ఎడ్ల యజమానులైన రైతు సోదరులకు రూ.10.17 లక్షల విలువైన 41 బహుమతులను అందించడం సంతోషమని చెప్పారు. పిన్నెల్లి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాంతిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పూజల రామయ్య, యూత్ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మోర్తల ఉమ, మండల పార్టీ నేతలు వెన్నా వెంకటేశ్వరరెడ్డి, మేకపోతుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతల వివరాలివీ..

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన ఎడ్లు 2,302.3 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతి రూ.లక్ష గెలుచుకున్నాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామానికి చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్లు 1,897.4 అడుగుల దూరం లాగి రెండో బహుమతి రూ.75 వేలను దక్కించుకున్నాయి. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు చెందిన మేక రామకృష్ణ ఎడ్లు 1,869.08 అడుగుల దూరంలాగి 3వ బహుమతి రూ.60 వేలను పొందాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం శ్రీనివాసపురం కాలనీకి చెందిన దప్పలి అంజిరెడ్డి ఎద్దులు 1,863.1 అడుగుల దూరం లాగి నాలుగో బహుమతి రూ.40 వేలను గెలుచుకున్నాయి. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు చెందిన డి.రోహన్‌బాబు ఎడ్లు 1,834.3 అడుగుల దూరం లాగి ఐదో బహుమతి రూ.30 వేలను దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లి గ్రామానికి చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్లు 1,712.9 అడుగుల దూరం లాగి ఆరో బహుమతి రూ.20 వేలను పొందాయి. ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం జేసీ అగ్రహారం చెందిన లక్కు మున్నయ్య ఎడ్లు 1,623.5 అడుగులు లాగి ఏడో బహుమతి రూ.10 వేలను దక్కించుకున్నాయి. మొత్తం ఈ విభాగంలో 9 జతల ఎడ్లు పోటీలలో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు పులి ఓబుల్ రెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, పత్తి కోటిరెడ్డి, చింతా శివారెడ్డి తెలిపారు. విజేతలైన ఎడ్ల యజమానులకు కోలా నరసింహారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, ఎర్రెద్దు శ్రీనివాసరెడ్డి, చింతా శివారెడ్డి, మేకపోతుల పేర్రెడ్డి, మద్దిగపు వెంకటరెడ్డి, పొట్లపాటి మల్లారెడ్డి, మంచికల్లు సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, మండలపు హనిమిరెడ్డి, సైదారెడ్డి, జడ్డా అమరారెడ్డి, జడ్డా అంజిరెడ్డి, చింతలపూడి వెంకటేశ్వరరెడ్డి, సోము శివారెడ్డి వరుసగా బహుమతులను అందజేశారు.

మహా శివరాత్రి వేడుకలకు శైవక్షేత్రాలు ముస్తాబు

- నేటి నుంచి మహా శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ
- మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలు
- ఈ నెల 18న శాంతి కళ్యాణం



గుంటూరు రోడ్‌లో శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం (ఇన్‌సెట్) శివుని విగ్రహం

సత్తెనపల్లి: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తెనపల్లి డివిజన్ పరిధిలోని శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఇప్పటికే ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. బుధవారం నుంచి మహా శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. అచ్చంపేటరోడ్‌లో ఉన్న శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, అమ్మిశెట్టి వారి వీధిలోని త్రికోటేశ్వర స్వామి ఆలయాలు, గుంటూరు రోడ్డులోని శ్రీ సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించనున్నారు. 16న లక్ష్మీ గణపతి హోమం, రుద్ర హోమం, 17న సామూహిక కుంకుమార్చన, 18న గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, లింగోద్భవ కాల దర్శనం, దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామికి శాంతి కల్యాణం నిర్వహిస్తారు. అన్న సంతర్పణ చేస్తారు. శ్రీ సనారి వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో మహా శివరాత్రి పురస్కరించుకొని శివ కల్యాణం , లింగోద్భకాల అభిషేకాలు నిర్వహించనున్నారు. పంచామృతాలతో అభిషేకాలు, పార్వతీ పరమేశ్వరులకు, గోవింద మాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామికి, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామికి కల్యాణం నిర్వహించనున్నారు. కల్యాణం అనంతరం అన్న సంతర్పణ చేపట్టనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న దృష్ట్యా వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

చిలకలూరిపేటటౌన్: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారుల ఇళ్లపై విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏడీఈ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోండి

సత్తెనపల్లి: ప్రతి రైతు ఈ- పంటలో పంట వివరాలు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రత్నమంజుల పేర్కొన్నారు. రబీలో సాగు చేసినటువంటి పంటలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసేందుకు మంగళవారం పాకాలపాడు గ్రామాన్ని వ్యవసాయశాఖ అధికారులు సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ-పంట నమోదు ద్వారా వైఎస్సార్ ఉచిత పంటల బీమాను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్ట పరిహారం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళీ, ఏడీఏ సీహెచ్ రవికుమార్, అరుణ చంద్ర, ఎస్.శ్రీధర్‌రెడ్డి, వీఆర్వో కె.వీర నరసింహారెడ్డి, వీహెచ్ఏ తస్లీమా రైతులు ఉన్నారు.

నకరికల్లు: రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ-క్రాప్‌లో పంటలు నమోదు చేసుకున్న రైతులు సత్వరమే ఈ-కేవైసీ నమోదు చేసుకోవాలని పిడుగురాళ్ల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవ రాయలు పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలం బడి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైరులో ఒక చదరపు మీటరు ప్రదేశంలో ఆకుల కత్తిరింపు, పిలకల తొలగింపు చేపట్టి రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పొలం పరిసరాల విశ్లేషణలో గుర్తించిన అంశాలను చార్టుల ద్వారా వివరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఓ కె.దేవదాసు, రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలి


బొల్లవరం(ముప్పాళ్ళ): రైతులు సాగు చేసే పంట వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ కమిషనరేట్ ఉప సంచాలకులు రత్నమంజుల చెప్పారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో రబీ సీజన్‌లో ఈ-పంట నమోదు ప్రక్రియను పల్నాడు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ రవికుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటకు మద్దతు ధర, నష్టపరిహారం పొందాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసి ఉండాలని స్పష్టం చేశారు. మొక్కజొన్న, శనగ పంటలను రవికుమార్ వ్యవసాయశాఖ కార్యాలయం సాంకేతిక వ్యవసాయాధికారి పి.అరుణచంద్రతో కలిసి పరిశీలించారు. నమోదు చేసిన పంట వివరాలు తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడారు. ఏఓ ఎం.అరుణ, వీఆర్వో తోట సంజీవ రావు, వీఏఏ పి.శ్రీనివాసరావు, వీఆర్ఏ షేక్ బుడే రైతులు పాల్గొన్నారు.

సైక్లింగ్ ఆరోగ్యకరం


పెదకూరపాడులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పెదకూరపాడు: సైకిల్ తొక్కడం ఆరోగ్యకరమని 75త్యాళ్ళూరు వైద్యాధికారి వెలిగొండరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో అయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వెలిగొండ రెడ్డి మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల క్యాన్సర్ కారణాలు, లక్షణాలు, ముందుగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లు, నివారణ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు.

క్షయ బాధితులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



రాజుపాలెం: క్షయ బాధితులు మందులు వాడే సమయంలో మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి వెంటనే తగ్గుతుందని డాక్టర్ కేవీ కృష్ణకుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిక్షయమిత్ర కార్యక్రమంలో భాగంగా ఆరుగురు క్షయ బాధితులకు పౌష్టికాహార కిట్లు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, తహసీల్దారు నళిని, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవితేజనాయక్, సూపర్ వైజర్లు జీవన్ రావు, ఉదయలక్ష్మి, ఉషారాణి, శివాంజనేయులు నాయక్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తులను పరిశీలించండి

ముప్పాళ్ళ: ఓటు హక్కు కోసం వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిశీలించాలని తహసీల్దార్ ఎం.భవానిశంకర్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.


PRK అన్నకు జన్మదిన శుభాకాంక్షలు
మీరే మా ధైర్యం... మీరే మా బలం
మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న
అలుపెరుగని ధీరుడు, మన ప్రియతమ నాయకులు
ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు
గౌ॥ శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని
కోరుకుంటూ
HAPPY BIRTHDAY
పంగులూరి లక్ష్మయ్య
సర్పంచ్, బోదిలవీడు
PSR. ఆంజనేయులు
మాచర్ల


జన్మదిన శుభాకాంక్షలు
మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో
నడిపిస్తున్న ప్రియతమ శాసనసభ్యులు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,
పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి. అధ్యక్షులు
గౌ॥ శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Wish you Happy Birthday MLA Sir
యన్. సురేష్ ఉద్యాన శాఖాధికారి,
మాచర్ల, పల్నాడు జిల్లా
వై. మోహన్ ఉద్యాన శాఖాధికారి,
గురజాల, పల్నాడు జిల్లా
మాచర్ల నియోజకవర్గ నర్సరీలు

తగిన జాగ్రత్తలతో టీబీ నుంచి బయటపడొచ్చు



ఫుడ్ బాస్కెట్‌లను అందిస్తున్న ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, డాక్టర్ సాయిశ్వేత

నాదెండ్ల: టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు మేరకు మందులు, తగిన జాగ్రత్తలు పాటిస్తే తక్కువ సమయంలోనే టీబీ నుంచి బయటపడవచ్చని నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిశ్వేత చెప్పారు. నాదెండ్ల, గణపవరం పీహెచ్‌సీల పరిధిలో 22 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు నిక్షయమిత్ర ఫుడ్ బాస్కెట్‌లను ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్‌తో కలిసి పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు పొందుతున్న వారి కి ప్రభుత్వం ఉచితంగా కిట్స్‌ను అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో కిట్‌లో రాగి పిండి, బెల్లం, వేరుశనగ గుళ్లు, కందిపప్పు, బియ్యం, ఆయిల్ ప్యాకెట్, సాయి మినపప్పు, గోధుమపిండి తదితరాలు ఉంటాయన్నారు. వ్యాధిగ్రస్తులు మంచి పౌష్టికాహారంతో త్వరగా వ్యాధి నుంచి కోలుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది భూపతిరావు, విజయరాజు, కల్పన, ఏఎన్‌ఎంలు సుమ, అనూష, ఆశలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జగనన్న చేస్తున్న మంచిని ప్రతి ఇంటికీ తెలియజేయాలి

- సీఎం ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి
- జగనన్న సైన్యంలా వ్యవహరించాలి
- సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమావేశంలో మంత్రి విడదల రజిని



మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: జగనన్న చేస్తున్న మంచిని ప్రతి ఇంటికీ తెలియజేయాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందని రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో చిలకలూరిపేట పట్టణం, మండలాల జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్ల సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కన్వీనర్లు, గృహసారథులు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని చెప్పారు. జగనన్న సైన్యంలా వ్యవహరించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో గెలవాలి అని లక్ష్యం నిర్దేశించారని, ఆ లక్ష్య సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు. కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సమన్వయంతో పార్టీ నాయకత్వం సూచనల మేరకు పనిచేయాలని చెప్పారు. ఇంటింటికీ తిరిగి ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ప్రభుత్వం చేస్తున్న మేలు, ప్రజలకు జరిగిన ప్రయోజనాలు వివరించి వారి అభిప్రాయం సేకరించాలని చెప్పారు. మా నమ్మకం నువ్వే జగనన్న అనే భావన ప్రజల్లో కలగజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

నిన్ను నమ్మం బాబు...

గత ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రతి హామీని విస్మరించి ప్రజలను మోసగించారని, బాబు ఎప్పుడూ హామీలు ఇచ్చేది మోసం చేయడానికే కాని అమలు చేయడానికి కాదన్న విషయాన్ని ప్రజలకు మరోమారు గుర్తు చేయాలన్నారు. బాబు హయాంలో ఆరువేల ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని, ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని నీరుగార్చి పేదల చదువులను భారం చేసిన విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు వంటి దళారీ, మధ్యవర్తి వ్యవస్థ లేదని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు పార్టీ పరంగా జీవితబీమా, ప్రమాదబీమా వంటి ప్రయోజనాలు కలుగజేస్తారని చెప్పారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తారని పేర్కొన్నారు. కొమరవల్లిపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు తోట బ్రహ్మస్వాములు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ మెంబర్ కోడె సుధారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు విడదల గోపీనాథ్, పఠాన్ తలహాఖాన్, గుత్తా వేములయ్య, బేరింగ్ మౌలాలి, గుంజి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేయాలి

చిలకలూరిపేటటౌన్: నాణ్యమైన విధ్యాబోధనకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని డీఈవో మేకతోటి వెంకటప్పయ్య చెప్పారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ చార్లెస్ ఉన్నత పాఠశాలలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరో తరగతి, తొమ్మిది, పదో తరగతులు చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంఈవోలు శ్రీలక్ష్మి, ఆంజనేయులు, శ్రీనివాసరావు హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

18న వినుకొండలో ఆదిదంపతుల కల్యాణం

వినుకొండ టౌన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గల గంగా బాల త్రిపుర సుందరి సమేత ప్రసన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 18న స్వామి వారికి శివపార్వతి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పురో హితులు డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ, ఆలయ అనువంశిక ప్రధానార్చకులు చంగవల్లి ప్రసాద్ శర్మ, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు వేలమూరు శేష సాయి శర్మల సహకారంతో, ఆలయ కమిటీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన దలిచిన దంపతులు 9440214075, 9849514347, 9848470776, 8309882577 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

అదేవిధంగా వినుకొండ కొండపైనున్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి సన్నిధిలో విశేష పూజలు, అభిషేకాలను పట్టణ పురోహితులు డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ, దేవాలయం నూతన అర్చకులు అరిపిరాల తేజ శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. కొండపైన జరిగే కార్యక్రమాలలో పాల్గొన దలచినవారు 9885035159, 8374810605 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆయన వెంట దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆకుల పావని, పురోహితులు డాక్టర్ వై. శ్రీనివాస శర్మ, వేలమూరు శేష సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ విజేతలకు బహుమతులు



సైక్లింగ్ విజేతలతో ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

నరసరావుపేట ఈస్ట్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లిరోడ్డులోని డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్-17, అండర్-19 బాల బాలికల సైక్లింగ్ పోటీలు మంగళవారం ముగిశా యి. స్టేడియంలో ఫెడరేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పట్టణ వైద్యులు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, డాక్టర్ సురా ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పోటీల పరిశీలకులు ఎం. గోపి, పి.వెంకయ్య, వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతల వివరాలు..

అండర్-17 బాలుర విభాగంలో వి.ఎం.సూర్యకుమార్ (గుంటూరు), సతీష్ కుమార్ (కృష్ణా), రవితేజ (అనంతపురం)

బాలికల విభాగంలో పి.పల్లవి, షేక్.జాస్మిన్ (గుంటూరు), సి.మేఘన (కర్నూలు).

టైమ్ స్టార్ట్ విభాగంలో..

బాలురు..

ఎం.రాజు (అనంతపురం), కె.పృథ్వీ రెడ్డి (గుంటూరు), పి.దిలీప్ (అనంతపురం).

బాలికలు..

పి.అనురాధరెడ్డి (గుంటూరు), మౌనిక, ఎస్.నటియా

బాలురు అండర్-19 మాస్ స్టార్ట్ విభాగంలో..

ఎస్.శ్రీనివాస్ (కృష్ణా), వై.వీరారెడ్డి (గుంటూరు), పి.ఒమరా వీరారెడ్డి.

బాలికల విభాగంలో.. టి.కావ్యశ్రీ (గుంటూరు), వాసంతి (వైఎస్‌ఆర్ కడప), పూజిత (కృష్ణా).

టైంస్టార్ట్ బాలుర విభాగంలో ఎ.సాత్విక్ (కృష్ణా), కె.భవానిశంకర్ (గుంటూరు), నాగలోకేష్ (కృష్ణా)

బాలికల విభాగంలో వి.భవాని, షేక్.కుషిందా(గుంటూరు), లిఖిత (కృష్ణా) విజేతలుగా నిలిచారు.

మహిళలకు రాయితీపై మత్స్యశాఖ రుణాలు

మత్స్య శాఖ అధికారి
పునుగోటి నాగ కిరణ్‌కుమార్



సదస్సులో పాల్గొన్న అధికారులు

శావల్యాపురం: గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలు అభ్యున్నతికి మత్స్యశాఖ ద్వారా రాయితీపై రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని నియోజకవర్గ మత్స్యశాఖ అధికారి పునుగోటి నాగ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫిష్-ఆంధ్ర,ఫిట్-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ క్రాంతి పథకంలో అధికారులు, గ్రామ సమాఖ్య సహాయకులకు (వీవోఏ) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల జీవనోపాదులు పెంపుదలకు ప్రభుత్వపరంగా చేపల, మటన్, చికెన్ వ్యాపార సంస్థల నిర్వహణ నిమిత్తం బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేయించి యూనిట్స్ ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు 60 శాతం రాయితీపై రుణ సదు పాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఒక లక్ష రూపాయల యూనిట్‌కు రూ. 40 వేలు రాయితీ, రూ.2 లక్షలకు రూ. 70 వేలు రాయితీ వర్తిస్తుందన్నారు. రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు, రూ.20 లక్షల, రూ.50 లక్షల వరకు యూనిట్స్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందన్నారు. 10 శాతం లబ్ధిదారుడు వాటాధనం చెల్లించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మహిళలకు అధిక ప్రాధా న్యత కల్పిస్తామన్నారు. ఇటీవల వినుకొండ పట్ట ణంలో లగడపాటి చందన ఓసీ మహిళ చేపల మార్కెట్‌కు రూ. 20 లక్షల వరకు రాయితీపై రుణా సదుపాయం కల్పించగా అందులో రూ.12 లక్షల రాయితీ ప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో యూనిట్స్ ఏర్పాటు చేసుకునే మహిళ లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈసదస్సులో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, సీసీలు బేబిరాణి, రమాదేవి, వీవోఎలు ఉన్నారు.

విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ వెంకటప్పయ్య

నరసరావుపేట ఈస్ట్: ప్రతి ఉపాధ్యాయుడు తన పాఠశాలలోని విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారి అభ్యున్నతికి పాఠశాల స్థాయిలోనే పునాదులు వేయాలని జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటప్పయ్య తెలిపారు. శంకరభారతీపురం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నరసరావుపేట, రొంపిచర్ల, నకరికల్లు మండలాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు పాఠశాలల్లో అనుసరించాల్సిన 40 అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డీఈఓ వెంకటప్పయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలల్లో బోధన నాణ్యతను పెంచాలని సూచించారు. వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య దశ అతి ముఖ్యమైనదిగా ప్రతి ఉపాధ్యాయుడు గుర్తించాలని కోరారు. పాఠశాల నుండే విద్యార్థుల వ్యక్తిగత నైపుణ్యాలు, లోపాలను గమనించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థి తన తరగతిలో ఏ గ్రేడ్‌సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినట్లయితే ప్రతివిద్యార్థి తన నైపుణ్యాలను పెంచుకొని ఉన్న తంగా ఎదుగుతాడని స్పష్టం చేశారు. పాఠశాలలోని ప్రతి సౌకర్యాన్ని విద్యార్థి ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాను త్వరలోనే ప్రతి పాఠశాలను వ్యక్తిగతంగా తనిఖీ చేస్తానని, ఆసమయంలో లోపాలను గమనించినట్లయితే కఠినచర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎంఈఓలు కె.జ్యోతికిరణ్, కె.పి.బాబురెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలి

బొల్లాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీవో టి.పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బత్తి రాము లు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టాలని అన్నారు. నూతనంగా పనులు గుర్తించి ప్రతిఒక్కరికీ పని కల్పించాలని సూచించారు.



జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
ప్రజల్లోంచి వచ్చినోడే ప్రజా ప్రతినిధి అవుతాడు..
జనం కోసం బతికినోడే జననేత అవుతాడు..
అభివృద్ధి వైపు నడిపినోడే ఆదరణ పొందుతాడు..
అండదండగా నిలిచినోడే అందలం ఎక్కుతాడు..
గ్రామ గ్రామాన తిరుగుతూ.. గడపగడపకు వెళ్తూ..
ప్రతి ఇంటి పెద్ద దిక్కుగా నిలుస్తూ.. అందరి మన్ననలు
పొందిన వాడే నిజమైన నాయకుడు అవుతాడు..
మాచర్ల నియోజకవర్గ అచ్చు అటువంటి నాయకుడే ఉన్నాడు..
అందరికీ ఆదర్శంగా ఉన్నాడు.. ఆయనే మన ప్రియతమ నేత,
ప్రభుత్వ విప్, వైసీపి జిల్లా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు
శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ......
వి. జగదీశ్వరరెడ్డి
సహాయ వ్యవసాయ సంచాలకులు, మాచర్ల
కట్ల లక్ష్మారెడ్డి
వ్యవసాయ అధికారి, మాచర్ల
వై. పుల్లారెడ్డి
వ్యవసాయ అధికారి, వెల్దుర్తి
బోయపాటి బ్రహ్మారెడ్డి
వ్యవసాయ అధికారి, రెంటచింతల
యర్రం అమర్‌రెడ్డి
వ్యవసాయ సంచాలకులు, దుర్గి
బత్తుల యలమందారెడ్డి
వ్యవసాయ సంచాలకులు
గోరంట్ల ప్రతాప్
MPE EO


HAPPY BIRTHDAY
MLA SIR
బోయ రఘురామిరెడ్డి
మున్సిపల్ చైర్మన్
తురకా కిషోర్
మున్సిపల్ మాజీ చైర్మన్
పోలూరి నరసింహారావు
మున్సిపల్ వైస్ చైర్మన్
మాచర్ల పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న
అందరి మన్ననలు పొందిన మన ప్రియతమ నేత,
ప్రభుత్వ విప్, వైసీపి జిల్లా అధ్యక్షులు,
మాచర్ల శాసనసభ్యులు
శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేస్తూ..
ఇ.వి. రమణబాబు
మున్సిపల్ కమీషనరు, మాచర్ల
మాచర్ల పురపాలక సంఘ కౌన్సిలర్లు
గట్టి అరుణకుమారి
1వ వార్డు కౌన్సిలర్
షేక్ బీబీజాన్
2వ వార్డు కౌన్సిలర్
యం.రామాంజిరెడ్డి
3వ వార్డు కౌన్సిలర్
రామిశెట్టి వెంకటేశ్వర్లు
4వ వార్డు కౌన్సిలర్
కలివెల జ్యోతి
5వ వార్డు కౌన్సిలర్
గెల్లిపోగు జగన్‌మోహన్‌రావు
6వ వార్డు కౌన్సిలర్
రామగాని రమణ
7వ వార్డు కౌన్సిలర్
సంతోష్
(8వ వార్డు కౌన్సిలర్
జగన్నాథం శివయ్య
9వ వార్డు కౌన్సిలర్
యర్రాకుల సిద్ధమ్మ
10వ వార్డు కౌన్సిలర్
బుడ్డి శ్యామల
11వ వార్డు కౌన్సిలర్
మహంకాళి కుమారి
12వ వార్డు కౌన్సిలర్
చవ్వా అనిత
14వ వార్డు కౌన్సిలర్
కొమెర రమణ
15వ వార్డు కౌన్సిలర్
పోలా శ్రీనివాసరావు
16వ వార్డు కౌన్సిలర్
చిన్ని ఏసోబు
18వ వార్డు కౌన్సిలర్
బత్తిన హైమావతి
19వ వార్డు కౌన్సిలర్
మాచర్ల జ్యోతి
20వ వార్డు కౌన్సిలర్
ముద్దిశెట్టి శ్రీనివాసరావు
21వ వార్డు కౌన్సిలర్
బత్తుల నరసింహారావు
22వ వార్డు కౌన్సిలర్
23వ వార్డు కౌన్సిలర్
24వ వార్డు కౌన్సిలర్
26వ వార్డు కౌన్సిలర్
షేక్ మదార్ సాహెబ్
27వ వార్డు కౌన్సిలర్
28వ వార్డు కౌన్సిలర్
షేక్ సుభాని సాహెబ్
29వ వార్డు కౌన్సిలర్
30వ వార్డు కౌన్సిలర్
31వ వార్డు కౌన్సిలర్
అనంతరావమ్మ
కో-ఆప్షన్ మెంబర్
కో-ఆప్షన్ సభ్యులు
షేక్ యాసిన్
కో-ఆప్షన్ సభ్యులు

క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి



గురజాల : క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి చెప్పారు. నగర పంచాయతీలోని జంగ మహేశ్వరపురంలో అర్బన్ హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఇందుకూరి సుబ్బారెడ్డి, యెనుముల దివ్యవాణీ సైదారెడ్డి, చవుటూరి వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పీటీసీ బాసిరెడ్డి ఇష్టకామిరెడ్డి, వైద్యులు నితిన్, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ టోర్నీ



పిడుగురాళ్ల: పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో భారత వనిత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కార్క్‌బాల్ క్రికెట్ టోర్నీని మూడోరోజు నర్సరావుపేటకు చెందిన ప్రముఖ లాయర్ మురహరి ప్రసన్నకుమార్ ప్రారంభించారు. మూడో రోజు జరిగిన మొదటి మ్యాచ్‌లో వీకే సీసీ, పార్దు సీసీ జట్లు తలపడగా పార్దు సీసీ గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఎస్ఎస్ సీసీ, వీకే వారియర్స్ రెడ్డిగూడెం సీసీ జట్లు తలపడగా ఎస్ఎస్ సీసీ గెలుపొందింది, మూడో మ్యాచ్‌లో లైమ్ సిటీ వారియర్స్, గుడ్‌విల్ సీసీ తలపడగా లైమ్ సిటీ వారియర్స్ గెలుపొందింది.

పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపాలని తహసీల్దార్ ఆదేశం



కారెంపూడి: మండలంలోని కాచవరం గ్రామంలో శ్రీసిమెంట్స్ నిర్మిస్తున్న పెట్రోలు బంకు నిర్మాణాన్ని ఆపాలని తహసీల్దార్ జె.శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం ఆదేశాలిచ్చారు. ఆ స్థలంలో కొంత ప్రభుత్వ భూమి ఉందని సర్వేయర్ సులేమాన్‌ఖాన్, వీఆర్వో పలుపులేటి సైదులు ప్రాథమికంగా నివేదించడంతో తదుపరి పరిశీలన జరిగే వరకు నిర్మాణ పనులు ఆపాలని తహసీల్దార్ ఉత్తర్వులు ఇచ్చారు.

108లో ప్రసవం
తల్లీబిడ్డ క్షేమం



రెంటచింతల: 108 వాహనంలో గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తున్న ఓ గర్భిణి మార్గ మధ్యలోనే ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. గురజాల మండలం సమాదానపేట గ్రామానికి చెందిన అంగోతు శిరీషాబాయి పురిటి నొప్పులు రావడంతో రెండో కాన్పు నిమిత్తం ఆస్పత్రికి వెళ్లేందుకు 108 అంబులెన్సుకు ఫోన్ చేశారు. స్పందించిన 108 ఈఎంటీ కె.విజయ కుమార్, పైలెట్ షేక్ ఖాదర్‌వలి వచ్చి శిరీషాబాయిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ఆమె వాహనంలో ప్రసవించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. వీరిని 108 సిబ్బంది గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అన్నదానం

మాచవరం: మాచవరంలోని ప్రేమ నిలయంలో చిన్నారులకు దాచేపల్లి పట్టణానికి చెందిన పుష్ప తన తల్లి రామిశెట్టి లక్ష్మీకాంతం 3వ వర్థంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పుష్ప, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే జనం

- మళ్లీ గెలిచేది వైఎస్సార్ సీపీనే
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి స్పష్టీకరణ

పిడుగురాళ్ల: ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నడుస్తారని, రాబోయే ఎన్నికల్లో ఆయననే అఖండ మెజార్టీతో గెలిపిస్తారని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని వల్లేల గార్డెన్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం 'మా నమ్మకం నువ్వే జగన్', సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో గృహ సారథులను నియమించామని స్పష్టం చేశారు. వీరంతా పార్టీకి రథసారథులుగా పనిచేయాలని సూచించారు.

88వేల కుటుంబాలకు కృష్ణాజలాలు

గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, స్థానిక నాయకులతో కలిసి ప్రతి కుటుంబాన్నీ కలవాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచించారు. గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలను, జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలని చెప్పారు. గురజాల నియోజకవర్గంలోనూ మళ్లీ మనదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. గురజాల నియోజకవర్గంలోని 55 గ్రామాల్లోని 88 వేల కుటుంబాలకు కృష్ణా జలాలు అందించబోతున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో గడప గడపకు ద్వారా 35 వేల కుటుంబాలను కలిశానని వివరించారు.

పిడుగురాళ్ల పట్టణంలో రూ.11 వందల కోట్లతో అభివృద్ధి

ఒక్క పిడుగురాళ్ల పట్టణంలోనే సుమారు రూ.11 వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. రూ.500 కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో 17 వేల గృహాలు ఉంటే ఇప్పటికే 5 వేల గృహాలకు కృష్ణానది జలాలు అందిస్తున్నామని వివరించారు. పట్టణ జనాభాలో 40 శాతం మందికి ఇళ్ల పట్టాలు అందిచామని, ఇళ్లు కుడా నిర్మించబోతున్నామని చెప్పారు. జానపాడు రోడ్డులో త్వరలోనే రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని వివరించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే పిడుగురాళ్ల బైపాస్ రోడ్డును పూర్తి చేయించామని, రెండు నెలల్లో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. టీడీపీ పాలనలో గురజాల నియోజకవర్గంలో ఫ్యాక్షనిజం పెచ్చుమీరిందని, ఇప్పుడు ప్రశాంతంగా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు అధ్యక్షత వహించారు. అనంతరం గృహసారథులు, సచివాలయ ఇన్‌చార్జిలు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి, అంబేడ్కర్, జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి షేక్ జైలాబ్దీన్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎండీ గఫార్, కదులూరి శివయ్య, కాలే మాణిక్యారావు, పవన్‌రెడ్డి, కొడూరి ప్రసాద్ పాల్గొన్నారు.



మహానేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు, నాయకులు

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసమే నవరత్న పథకాలను అందిస్తోందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఉస్మాన్ మేస్త్రీ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎండీ గఫార్, మైనార్టీ నాయకులు ఎండీ జబ్బార్, వార్డు కౌన్సిలర్ షేక్ సైదావలి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే తలకు టోపీ ధరించారు. మహిళలు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి హారతులు పట్టారు. పూలజల్లు కురిపించారు. వార్డులోని పాటిగుంతలలో వేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధిని వివరించారు. కరపత్రాలను అందజేశారు. తర్వాత ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో సరైన రోడ్లు లేవని, మంచినీరు లేక స్థానిక మైనార్టీలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని మైనార్టీలు నివసించే పాటిగుంతల ప్రాంతంలో ప్రతి ఇంటికీ కృష్ణా జలాలను అందించినట్టు పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ కొళాయిలు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రధాన రహదారి గుంతలమయంతో ఉండేదని, ఇప్పుడు సీసీ రోడ్డు నిర్మించామని వెల్లడించారు. మైనార్టీ సోదరులు ఈ రోజు రోడ్లు వేశారని, తాగునీరు అందించారని చెబుతుంటే చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు షేక్ జైలాబ్దీన్, కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు షేక్ సైదావలి, ఎస్‌కే సైదావలి, షేక్ అబ్దుల్లా, మాదాల కిరణ్‌కుమార్, అజ్మిర శారద, షేక్ జానిబాబు, ఎండీ అలీం, ఎండీ ఖయ్యూం, లతీఫ్, రషీద్, సత్తార్, సిద్దిక్, షేక్ మస్తాన్‌వలి, ఎండీ బాబర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం

వెల్దుర్తి: మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ శివరామయ్య చెప్పారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, పారిశుద్ధ్యం, వైద్య ఆరోగ్యం, తాగునీటి సమస్య, మండల పరిషత్ నిధులు వినియోగంపై చర్చ జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాలలో అత్యవసర సమస్యలు గుర్తించి పరిష్కరించాలని కోరారు. మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డిని మండల పరిషత్ అధికారులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేతావత్ రూప్లీబాలునాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాయంకుల గోపాల్, ఎంపీడీఓ ప్రసాద్, డీటీ బ్రహ్మయ్య, ఏఈలు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర నాయక్, ఈఓపీఆర్డీ జవహర్‌లాల్ నెహ్రూ, ఎంఈఓ అల్లి సురేష్, ఏఓ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

బీమా చెక్ అందజేత

వెల్దుర్తి: మండలంలోని శిరిగిరిపాడు గ్రామానికి చెందిన కంపసాటి ఆంజనేయులు పోస్టాఫీసులో జీవిత బీమా పాలసీని రూ. 3లక్షలకు చేశాడు. రూ. 29వేలు చెల్లించిన తరువాత ఆయన మృతిచెందాడు. దీంతో ఆయన భార్య నామినీ కంపసాటి రోజాకు రూ.3,29,038 చెక్కును మంగళవారం వెల్దుర్తి పోస్టాఫీసులో నర్సరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి అందజేశారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కన్నా నాగరాజు కాలనీకి చెందిన షేక్ జానీ(42) మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ సభ్యులతో తరచూ గొడవ పడుతున్నాడు. సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి ఇంటి సమీపంలోని ఒక ప్రార్థనామందిరంలో నిద్రించాడు. మిత్రులు ఉదయం లేచి చూడగా జాని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెంది ఉన్నాడు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

రెంటచింతల: స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయ ప్రథమ వార్షిక మహోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రాలతో గ్రామం పులకించిపోయింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి శాంతి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా గ్రామం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులతో కళకళలాడింది. మధ్యాహ్నం రెండు వేల మందికి మహాన్నదానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పీఆర్కే ప్రారంభించారు. అనంతరం పీఆర్కేను ఘనంగా సన్మానించారు. తొలుత గ్రామానికి వచ్చిన పీఆర్కేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయంత్రం ఐదు గంటల నుంచి స్వామి గ్రామోత్సవం జరిగింది. స్థానిక బ్రహ్మయ్య బావి సెంటర్లో స్వామి లడ్డూ వేలం పాటను నిర్వహించారు. లడ్డూతోపాటు బంగారు లాకెట్‌ను పాటదారునికి అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టిపాళ్ల కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో యాజ్ఞిక బ్రహ్మ శ్రీమాన్ మారేపల్లి వెంకట రమణాచార్యులు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఈఓ గాదె రామిరెడ్డి, మల్లికార్జున స్వామి దేవస్థానం అధ్యక్షులు పల్లెర్ల లక్ష్మారెడ్డి, కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, మోర్తల ఉమ, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, యేచూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి

రేపు గడప గడపకు మన ప్రభుత్వం

పిడుగురాళ్ల: పట్టణంలోని 32వ వార్డులో ఈనెల 16న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు మంగళవారం తెలిపారు. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమానికి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నట్లు వివరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి శేషాద్రి

కారెంపూడి: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని గురజాల కోర్టు జడ్జి శేషాద్రి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికలతో బాత్రూమ్‌లు శుభ్రం చేయించడంతో వారు అనారోగ్యానికి గురయ్యారని మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన జడ్జి శేషాద్రి పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జ్ ఎస్‌ఓ, ఉపాధ్యాయులు, విద్యార్థినులను విచారణ చేశారు. విద్యార్థినులతో బాత్‌రూమ్‌లు క్లీన్ చేయించడంపై జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల సంరక్షణ సక్రమంగా ఉండేలా చూడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోసారి పాఠశాలను సందర్శిస్తానని, పద్ధతి మార్చుకోవాలని ఆదేశించారు.

ఉద్యోగులు సమర్థంగా పనిచేయాలి

దాచేపల్లి : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థంగా అమలు చేయాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య చెప్పారు. నడికుడి సచివాలయంలో నడికుడి 1, 2, 3 సచివాలయాల ఉద్యోగుల సమావేశం మంగళవారం నిర్వహించారు. శాఖల వారీగా ఉద్యోగుల పనితీరుపై సమీక్షించారు. చైర్మన్ సాంబయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం, ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధిలాంటి వారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అర్హులందరికీ పథకాలు అందేలా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు మందపాటి వీరారెడ్డి, ఈదా వెంకటరెడ్డి, దేవళ్ల ప్రసన్నలక్ష్మీ, నాగుబండి గురువులు, వందనపు వెంకట్రామయ్య, కోఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, మాజీ జెడ్పీటీసీ కొగంటి శివన్నారాయణ, నాయకులు వెంకటరెడ్డి, పిచ్చయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సాంబయ్య

నీటి సమస్యకు పరిష్కారం



మోటార్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం

దుర్గి: అడిగొప్పల గ్రామంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా స్థానికులు నీటి సమస్యను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం అడిగొప్పల గ్రామాన్ని సందర్శించి మోటార్లకు, వాటర్ ట్యాంకు నుంచి వస్తున్న లీకేజీలకు, పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు. సమస్యను పరిష్కరించారు. ఇతర వాటర్ ట్యాంకులను పరిశీలించి స్థానిక పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. వేసవి దృష్ట్యా, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

దాచేపల్లి/రెంటచింతల : క్యాన్సర్ బాధితులు మానసికంగా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అమూల్య చెప్పారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, పీహెచ్‌సీ సిబ్బంది, హైస్కూల్ విద్యార్థులు నగర పంచాయతీ పరిధిలో చేపట్టిన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి చికిత్స పొందాలని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా క్యాన్సర్ వ్యాధికి ఉచితంగా చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని డాక్టర్ అమూల్య చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

- రెంటచింతలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సైకిల్ ర్యాలీని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రకాలు, లక్షణాలు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ పూజల నాగేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



దాచేపల్లిలో ర్యాలీ చేస్తున్న సిబ్బంది



రెంటచింతల గ్రామంలో నిర్వహిస్తున్న ర్యాలీ

స్వాతంత్య్ర సమరయోధునికి నివాళి

మాచర్ల: స్వాతంత్య్ర సమరయోధుడు, సామాజికవేత్త కర్పూరపు కోటయ్యకు పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. మంగళవారం శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో స్వాతంత్య్ర సమ రయోధుడు, సామాజికవేత్త కర్పూరపు కోటయ్య సంస్మరణ సభను నిర్వహించా రు. అందులో భాగంగా పీఆర్కేతోపాటు మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు సి.హెచ్.సైదులు, జిల్లా కార్యదర్శి వై.హేమమురళి, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు జింకల నాగేశ్వరరావు యాదవ్, జిల్లా గౌడ సంఘ నాయకులు మాదాల పాండు రంగారావు, మాజీ సర్పంచ్ గాలయ్య, మేకపోతుల ప్రసాద్, వడ్డెంగుంట శివ తదితరులు కోటయ్యకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

జగనన్న ప్రోత్సాహం వల్లే పేద విద్యార్థులకు ఉద్యోగావకాశాలు



టెక్ మహీంద్ర కంపెనీకి ఎంపికైన న్యూటన్స్ కళాశాల విద్యార్థులు

మాచర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విద్యా పథకాల వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలుస్తున్నారనడానికి సాఫ్ట్‌వేర్ కంపెనీ టెక్ మహీంద్రలో తమ సంస్థ విద్యార్థులు 66 మంది ఉద్యోగాలు సాధించడమే నిదర్శనమని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి చెప్పారు. మంగళవారం న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 66 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సాయమందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీశ్వరరెడ్డి, డీన్ సందీప్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.